డీ॥ తెల డిల్లీ, అలవాటుపడి ఇవాళ క్రొత్తగా బాంకీసమాస్టాకోసం ఎగురుమాసే భార్య ఇంకా తిరిగివస్తాడని పసగరచ్చకొట్టిన వీధి జనం రద్దీ ఎంత పద్దమాగినా అడుగులు ముకుళించుకుపోయి, పళ్ల కౌగిట్లో జాగిరాల వలె జాంగిలబడిన ఆకులంతె ఇంటికి భర్త ఇంకా రాలేదని విసుగుపడి, దుప్పె మటలు పోసి, పుట్టింటిదగ్గర తన పేరటపున్న అంటుమామిడితోట (ఎకరంన్నర) సుర్తు తెచ్చుకొని, కొంత తృప్తిచెంది, పెదవి విరచి, పడకకుర్చీలో కూలబడిన భార్య సాయంత్రం వెలుతురు పడకకుర్చీమీద జలతారు సిగ్గులా నిలుచివుంది అర్ధాంగి టాజ్ మహల్ కూలిపోతున్నది

'ఇంటికి రానివ్వ చెబుతాను' ప్రేమ చేత నాలుగు చీవాట్లూ వేస్తానని భార్య నాన్న కొరబుద్బంది పట్టుకొస్తాడని పళ్లు పులిసిపోయేలా ఇంకా మేలుకొనేవున్న పాపాయికి తెలీదు భార్యకి తెలియదు. గృహసంసారం, ఇబ్బంది, ఒరువులూ సరుకులూ లాగడం, లాడూ పేరూ మోయడం తప్ప వాడికే ఏమీ తెలియదు ప్రపంచం పరిహాసం కాదు ఆటవస్తువు కాదు ప్రాణం జ్వలిస్తుంది ప్రాణం కోరుతుంది ప్రాణం యిస్తుంది ప్రాణం ఇనిస్తుంది మృత్యువు ఇదేతీరు ఇది పగలు ఇదే రేయి ఇదే రాయి ఏదీ లేదు ఇది భీతావహమైన సుందరము కదలిక ప్రాణసంకటమైన వేళ

౪

దేవుడా, ఇంక నీకో నమస్కారం
సుర్యాడు ఉదయం—

కోకిలమ్మ గుండెల మీటులై బంగారు రంగు పరివారంగా సహాగిస్తున్న సంపుటి, పుష్పాలు రాలుతున్న ప్రత్యూష నిశీస్సిత శాన ఖగ్గాలు గాయి గిల్లుగిల్లున నవ్వాయి వీధి అపరాజితావని ఖడ్గమృగం కళ్లు నలుముతోంది గద్దిలోకి వచ్చి

'ఏమిటి సంగతి' ఎవరూ అడగరు
'ఎందుకు సంపారా' ఎవరూ చూడ్లేదా
'చావడం మంచిది' ఖడ్గమృగం అరిచింది
'గుంపులో ఉంటే చచ్చాం' మర్కటం మాట్లాడింది 'అట్లాగా'

'ఒకడొస్తే ఎయ్యనంది బాధపడతారు'

'[illegible]'
'[illegible]'
'[illegible]'

ఖడ్గమృగం చెట్టున చెంప చీరేసింది చెంపకొంచి రక్తం జివ్వునలా సింది ఎలుపలికి, జివ్విమొక్కలకలె రక్తం దేవుడా, నీపేరు పెట్టి పిలుచుకుంటున్నామే, 'అట్లాగా ఎహ్హె హ్హే హ్హే!' ఖడ్గమృగం గల్లు గల్లున నవ్వింది 'జాగ్రత్త సుమా!' హుకుం జారీ చేసింది సిగిరెట్టు తీసి వెల్గించి చకచకా మెరుస్తూ వెళిపోయింది

దేవుడా, నీ అవసరం తీరింది మాకు
బహుశా మీరు వినకపోవచ్చు
'ఏమిటి సంగతి'
'అంతా బాగానేవున్నారు'
'ఏమిటి విశేషం'
'ఆ ఎవడో వచ్చాడు'
'ఎందుకూ' కత్తి ఉందా దగ్గర
'కాల్చిచంపారు'
'వస్తావా'
'ఎక్కడికి'
'హోటల్ కి'
'పోదాం పద'
'ఏమిటి సంగతి'
'అంతా బాగానే వున్నారు'
బహుశా మీరు వినకపోవచ్చు
బహుశా మీరు తెలీకపోవచ్చు
బహుశా మీరు మానవులు కాకపోవచ్చు
ఆగస్టు నలభైరెండు తలమీద రక్తం గుమ్మరించకుండి



రాష్ట్రపతి సమ్మానం - ఆస్ట్రేలియా రాయబారం డా॥ ఓస్కారు టాస్పెరంగారు